ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.25.10.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.
2. నిన్న కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు ఈ రోజు ప్రైవేట్ వాహనాల తనిఖీలు చేపడుతున్నారు.
3. రాష్ట్ర మంత్రి వర్గం గురించి బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యాలు బాధాకరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు.
4. ప్రధానమంత్రి తన మనసులోని మాటను దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

-------------------------------

వాకిటి శ్రీహరి:

మత్స్య కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీ పై చేప పిల్లల పంపిణీ చేస్తోందని పశుసంవర్ధక శాఖ, యువజన క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్నగర్ హన్వాడ మండలం హేమ సముద్రం చెరువులో స్థానిక శాసన సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చేప పిల్లలను ఈ రోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల రూపాయల వ్యయంతో 26 వేల చెరువులలో చేపలు రొయ్యల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్య సంపదను పెంపొందిస్తూ... భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో చేపలను ఎగుమతి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

--------- Byte: వాకిటి శ్రీహరి బైట్ ----------

పీటీసీ, మహబూబ్ నగర్

---------------------------

తనిఖీలు:

రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ప్రయపేటు ట్రావెల్ వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలో నిర్వహించిన తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 12 బస్సులపై కేసులు నమోదు చేశారు, 8 బస్సులను సీజ్ చేశారు. సంగారెడ్డి జిల్లా ముత్తంగి ఓఆర్ఆర్ మూడవ ఎగ్జిట్, రాజేంద్రనగర్ పరిధి గగన్ పహాడ్ వద్ద, ఎల్బీ నగర్‌లోని చింతలకుంట ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆర్టీఏ అధికారుల తనిఖీలు చేస్తున్నారు. నిన్న కర్నూలు లో జరిగిన బస్సు అగ్ని ప్రమాద ఘటన దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ నుంచివస్తున్న ట్రావెల్స్ బస్సులలో ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు.

డెస్క్

------------------------

న్యూ యాక్సిడెంట్-కర్నూల్:

కాగా నిన్ జరిగన ప్రమాద ఘటన మరువక ముందే కర్నూలులోనే ఈరోజు మరో బస్సు ప్రమాదం జరిగింది. బెంగళూరు నుండి హైదరాబాద్ కు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు తెల్లవారుజామున 4 గంటలకు లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. ప్రాణానష్టం ఏమీ జరగలేదని వెల్లడించారు.

డెస్క్

---------------------------

అద్లూరి లక్ష్మణ్:

రాష్ట్ర మంత్రి వర్గాన్ని దండుపాళ్యం అని బీఆరెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు భాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ మైనార్టీ సంక్షేమ మంత్రి అద్లూరి లక్ష్మణ్ అన్నారు. సిద్ధిపేట జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. కేబినెట్ సమావేశంలో ప్రజలకు సంబంధించిన విషయాలే తప్ప, వ్యక్తిగత విషయాలేవీ మాట్లాడలేదని మంత్రి స్పష్టం చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై, 20 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమని అన్నారు. అంతకుముందు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు.

-పీటీసీ సిద్దిపేట

-------------------------

తుమ్మల – సమీక్ష:

ఈ ఉదయం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార హ్యాండ్లూమ్ & టెక్స్టైల్స్ శాఖల మంత్రి గారైన తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, మార్కెటింగ్ డైరెక్టర్ మరియు తెలంగాణ మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొంటారు. సమావేశంలో పత్తి కనీస మద్దతు ధర, కోహెడా మార్కెట్ అభివృద్ధి, మార్కెటింగ్ శాఖలో కొత్తగా ఆమోదించిన పనుల స్థితి తదితర అంశాలపై చర్చించారు.

SDP

-----------------------

రేవంత్-ఢిల్లీ:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ కోర్ కమిటీకి సమావేశం నేపథ్యంలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికతో పాటు జూబ్లీహిల్స్ బై పోల్, స్థానిక సంస్థల ఎన్నికలు, మంత్రివర్గ విస్తరణ, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేతలతో రేవంత్ చర్చించే అవకాశముంది.

డెస్క్

----------------------------

ఎంపీ కావ్య:

వరంగల్ జిల్లా వేగంగా అభివృద్ధి చెందడానికి కేంద్ర నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టల పురోగతిపై జిల్లా కలెక్టర్ సత్య తో కావ్య సమావేశమయ్యారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వరంగల్ అభివృద్ధి కోసం తన గళాన్ని వినిపించేందుకు కృషి చేస్తానన్నారు.

వరంగల్ జిల్లా పి టి సి

----------------------------

కర్ణన్:

సామాజిక మాధ్యమాల్లో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎనిమిది మందిపై క్రిమినల్ కేసులు

నమోదు చేసినట్టు తెలిపారు. జాయింట్ పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌తో కలిసి పాత్రికేయులతో కర్ణన్ మాట్లాడారు. నవంబరు 11న జరుగనున్న ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

డెస్క్

-----------------------

మెగా జాబ్ మేళా

నిరుద్యోగ యువతకకు ఉపాధి కల్పించేందుకు సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి భారీ స్పందన లభించింది. డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్చేంజ్, సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. నిరుద్యోగుల రద్దీ దృష్ట్యా రేపు కూడా జాబ్ మేళా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. జాబ్ మేలా పై మా ఆకాశవాణి ప్రతినిధి అందిస్తున్న మరిన్ని వివిరాలు....

**------ పీటీసీ వాయిస్ కాస్ట్ ----------**

పిటిసి నల్లగొండ

-------------------

జీఎస్టీ:

జీఎస్టీ సంస్కరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పన్నుల విధానంలో వ్యవసాయంలో నీటి సరఫరాకు ఉపయోగించే డ్రిప్పు పరికరాలపై జిఎస్టి భారీగా తగ్గింది. ములుగు జిల్లాకు చెందిన రైతు ప్రశాంత్ ఆకాశవాణితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

-------------రైతు ప్రశాంత్ సౌండ్ బైట్-------------------

పీటీసీ, ములుగు

--------------------------

పోక్సో:

బాసరలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ముర్తుజ ఆలీపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ముధోల్ సిఐ మల్లేష్ తెలిపారు. విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడన్న తల్లిదండ్రులు ఫిర్యాదుతో.. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. విచారణ కొనసాగుతున్నందున నిందితుడ్ని విధుల్లో నుండి తప్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న వెల్లడించారు.

పీటీసీ నిర్మల్

-----------------------------

జీఎస్టీ-శ్వేత:

చిన్నపిల్లల అవసరాల వస్తువులపై జీఎస్టీ తగ్గించడం సంతోషకరమని, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జవారి పేటకు చెందిన మహిళా అన్నాడి శ్వేత చెప్పారు. ఆకాశవాణి తో ఆమె మాట్లాడుతూ.... జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో తమకు ఈ నెలలో 400 రూపాయల వరకు ఆదా అయ్యాయని చెప్పారు.

**--------------<u>బైట్</u> : వినియోగదారు : శ్వేత -----------**

పీటీసీ సిరిసిల్ల

------------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 127వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

------------------------------

**వాతావరణం**

రాష్ట్రవ్యాప్తంగా రాగల మూడు రోజుల్ల అక్కడక్కడ ఉరుములతో కూడిన ఓ మోస్తరు జల్లులు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈదురు గాలులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

PN

-----------------------

అమరవీరుల వారోత్సవాలు:

ఆసిఫాబాద్ జిల్లాలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో నిన్న రాత్రి జిల్లా కేంద్రంతో పాటు, కాగజ్ నగర్ పట్టణంలో పోలీసులు అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

--------------------------

రైతుల ఆవేదన:

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గత రాత్రి వరకు కురిసిన వర్షాలతో పత్తి పంటకు భారీగా నష్టం వాటిల్లింది. పంట దిగుబడి వచ్చే సమయంలో వర్షం కురవడంతో పత్తి నేల రాలిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

--------------------------

భైంసా  మున్సిపాలిటీ:

భైంసా  మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు.

పిటిసి నిర్మల్ జిల్లా

------------------------

వీహెచ్పీ-నల్గొండ:

నల్గొండ జిల్లాలో గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి జూకూరి సంపత్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో... గోరక్షకుడిపై కాల్పుల దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్- గోరక్ష విభాగం నల్గొండ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.

పీటీసీ, నల్గొండ

----------------------

నాగుల చవితి:

మంచిర్యాల జిల్లాలో కార్తీక మాసం నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చెన్నూర్ అంబా అగస్తేశ్వరాలయానికి ఆలయానికి తెల్లవారుజాము నుండే పుట్టలో పాలు పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

పీటీసీ, మంచిర్యాల

----------------------